నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 15, 2024 | www.navatelangana.com

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ గా పెద్ద విజయ్ కుమార్ డైరెక్టర్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్,సత్తూరు చంద్రకుమార్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్,మారేపల్లి సురేందర్ రెడ్డి, సిజె బెనహర్ పాల్గొన్నారు.

మునుగోడు ఎమ్మెల్యేకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఘన స్వాగతం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మహబూబ్ నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డిని పరామర్శించేందుకు దేవరకద్ర వెళ్తున్న ఆయన, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే గారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులను పరిచయం చేశారు. ఎమ్మెల్యే పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, మారే పల్లి సురేందర్ రెడ్డి ఉన్నారు.

మిడ్జిల్‌లో గణేష్ లడ్డూ మిడిదొడ్డి విజయ్ కుమార్ కైవాసం

నవ తెలంగాణ- మిడ్జిల్

వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశా నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన మిడిదొడ్డి విజయ్ కుమార్ గణేష్ లడ్డూ బహిరంగ వేలంలో 1,25,000 లడ్డు దక్కించుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన సందర్భంగా డప్పు కోలాటాలు వాయిద్యాలతో భక్తి శ్రద్ధలతో గణపతిని పూజించి నిమజనం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాపార సంగం గౌరవ అధ్యక్షులు పాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హైమావతి అధ్యక్షులు కృష్ణ, నిర్వాహకులు,రాజేశ్వర్,గంజిశేఖర్,అశోక్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాసులు భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ మేవా ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ (ఆల్ మేవా)ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆ సంఘం. రాష్ట్ర అధ్యక్షులు షేక్ పారుఖ్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం ఉమ్మడి జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను విడనాడాలని కోరారు. ఉద్దేశపూర్వకంగానే దేశంలోని ముస్లింలను అణచివేసి వారి భూములను లాక్కొని రెండోతరగతి పౌరులుగా మారే కుట్రలో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చిందన్నారు. ఈ బిల్లును దేశంలోని లౌకికవాదులతో కలిసి తిప్పికొడుతామని అన్నారు. రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం ముస్లింలు పోరాటానికి సిద్ధపడాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వహీద్ షా ఖాద్రీ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో సంఘం సభ్యత్వాలను అధిక మొత్తంలో చేయాలని సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మహ్మద్ అయూబ్, అబ్దుల్ ఖలీల్, వనపర్తి జిల్లా ఆధ్యక్ష, కార్యదర్శులుగా ఇస్రాత్‌అలీ,సయ్యద్‌అబ్దుల్ జమీర్, నారాయణపేట అధ్యక్ష, కార్యదర్శులుగా ఫజి పుర్ రహెమాన్, ఖాజా మహబూబ్ ఖాన్ ,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మహ్మద్ అబిద్ అలీ, మహ్మద్ లతీఫ్ లను ఎన్నుకొని నియామకపత్రాలు అందజేశాడు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి అబ్దుల్ రషీద్, సహాయ కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్, నాయకులు సయ్యద్‌ఖాజా నిజాముద్దీన్,ఎండి, హకీం, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యెన్నంకు ఘన సన్మానం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ సభ్యునిగా నియమితులైన మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని శనివారం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుగళ్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జిల్లాకు సంబంధించి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు,సాధారణ నిధులతో ఎస్సీ వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ , బడ్జెట్ కేటాయించడంలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ప్రజాపద్దుల కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రిటైర్డ్ పెన్షనర్లకు అన్ని రకాల పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల రిటర్మెంట్ బెనిఫిట్ డబ్బులను రిటైర్ అయిన తక్షణమే ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను వెంటనే రిలీజ్ చేయాలని, రెండో పిఆర్సి నివేదికను ప్రకటించి పిఆర్సి అమలు చేయాలని ఉద్యోగులకు, పెన్షనర్లకు ఎలాంటి ఆర్థిక మినహాయింపు లేని హెల్త్ కార్డులను మంజూరు చేసి అన్ని కార్పొరేట్ హాస్పిటల్ లో అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన టాప్రా జిల్లా విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల కోసం సౌకర్యాల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న సంఘంగా టాప్ర రాష్ట్రంలో ముందంజలో ఉందని, వృద్ధాప్య దశలో,హెల్త్ కార్డ్ లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందుల్లో పెన్షనర్లు ఉన్నారని, లక్షలాది రూపాయలు పోసి ఆరోగ్యాలను కాపాడుకోలేకపోతున్నారని, కాబట్టి వెంటనే చందా మినహాయింపులేని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, నూతన రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల సానుభూతితో వ్యవహరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పెన్షనర్ల ఉద్యమాన్ని ఉధృతం చేయడం కోసం హైదరాబాద్ రాష్ట్ర కేంద్రంలో పెన్షనర్ల రాష్ట్ర సంఘ కార్యాలయాన్ని నూతన భవన నిర్మాణాన్ని గాంధీ హాస్పిటల్ ఎదురుగా నిర్మిస్తున్నామని,దీనికి మహబూబ్నగర్ జిల్లా పెన్షనర్లు ఇతోధిక సహాయం అందజేయాలని కోరారు. ఈ సమావేశానికి టాప్రా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మోతుకూరి నరహరి లు అతిథులుగా హాజరై ఉపన్యాసించారు. జనరల్ బాడీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కే రామదాసు అధ్యక్షత వహించగా,ప్రధాన కార్యదర్శి నరసింహులు నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కే అంజనేయులు, నాయకులు ఎన్ కిష్టయ్య, ప్రకాష్ రావు, కృపన్న, ఎం బాలరాజు ఎస్ జగపతిరావు, కే రఘుపతి రెడ్డి, టి హనుమయ్య కే శివరాజ్ లతోపాటు వందమంది రిటైర్డ్ పెన్షనర్లు పాల్గొన్నారు.

బ్యాంకులో లోనుల పేరుతో రూ. కోటి టోకరా..!

- ఆందోళన వ్యక్తం చేస్తున్న మహిళలు
- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

నవతెలంగాణ- క్రిష్ణా

మహిళాల పేర్లు పై లోన్ తీసుకుని ఉడయించిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని గుడెబల్లూర్ గ్రామంలో చోటు చేసుకున్నది.మహిళలు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన సీపీరెడ్డి దంపతులు వివిధ ప్రవేట్ ఫైనాన్స్ బ్యాంకుల ద్వారా ఐదు మంది మహిళలతో గ్రూపులుగా చేసి దాదాపు 60 మంది మహిళ ఆధార్, పాన్ కార్డు తీసుకొని మక్తల్, కర్ణాటక రాష్ట్రంలోని శక్తినగర్ లోని బందన్, ఆశీర్వాద, స్పాందన్, లక్ష్మి భారత్ ఇండివిజువల్ ఫైనాన్స్ ప్రైవేట్ బ్యాంక్‌లో ఈ ఐదు బ్యాంకులలో డెవలప్మెంట్ లోన్లను ఒక్కొక్కరి పేర్లు మీద దాదాపుగా 2 లక్షల దాకా తీసి ఆ లోన్ డబ్బులను నెల, వారం వారీగా వాంతులు మేమే కట్టుకుంటామని నమ్మించి ఒక్క సంవత్సరం వరకు వాంతులు కట్టి మహిళలను నమ్మించి అదే అదునుగా భావించిన ఆసీపీరెడ్డి దంపతులు అదే బ్యాంకులలో అదే మహిళలను బ్యాంకులకు తీసుకుని వెళ్లి వ్యక్తిగత లోన్లను ఇప్పించి ఆ మొత్తం డబ్బులను తీసుకొని పోయారు. నెల, వారం చెల్లించకుండా ఉన్నారు.దింతో బ్యాంక్ వారు ఈ లోన్లు తీసుకున్న మహిళల ఇంటికి చేరుకొని మీరు తీసుకున్న వ్యక్తి గత లోన్లు ు చెలించాలని అనగా మహిళల చేసేది లేక సాటి మహిళలు కల్పి సీపీరెడ్డి ఇంటికి వెళ్లారు. తాళం వేసిన ఇల్లును చూసి మోసం పోయామని తెలుసుకున్న మహిళలు మాకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. తమ పేర్లు మీద తీసుకున్న లోన్లు డబ్బులు భర్తలకు తెలియకుండా సీపీరెడ్డి దంపతులకు చేతులో పెట్టి మోసపోయిన మహిళలు దాదాపు కోటి రూపాయల పై మోసం పోయినట్లు మహిళలు ఆందోళన చెందారు.

నేడు జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి రాక

- జీఎంఆర్ తండ్రి దశదిన కర్మకు రానున్న సీఎం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్‌ప్రాంతీయప్రతినిధి

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసుధన్‌రెడ్డి తండ్రి గవినోళ్ల కృష్ణారెడ్డి ఈనెల 5న చనిపోయిన విషయం తెలిసిందే. దమగ్నాపూర్‌లో జరిగే ఆయన దశదిన కర్మకు రానున్నారని ఒక ప్రకటనలో అధికార వర్గాలు తెలిపాయి. ఉదయం 11.30 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి హెలీకాప్టర్ ద్వారా 12.10కి దమగ్నాపూర్‌కు చేరుకుంటారన్నారు.అక్కడ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తారు.ఎమ్మెల్యేను ఓదార్చిన తర్వాత నేరుగా ఆయన హైద్రాబాద్ చేరకుంటారు.సీఎం రాకకోసం దేవరకద్రలో భారీ ఏర్పాట్లు చేశారు. హెలీప్యాడ్, పోలీసు బందోబస్తుపై జిల్లా ఎస్పీ పరిశీలన చేసి ఎక్కడ ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు చేశారు. జీఎంఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు శనివారం పరామర్శించారు. తండ్రి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

లక్ష్మీదేవమ్మకు ఘన నివాళ్లు

- కన్నీరుమున్నీరైనా మహిళలు
- మృత దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- మహిళా ఉద్యమాలకు మణిరత్నం లక్ష్మీదేవమ్మ
- ఉమ్మడి జిల్లా ఐద్వా బలోపేతం కోసం ఆమె కృషి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేతో పాటు పార్టీల నాయకులు కార్యకర్తలు వచ్చి ఘన నివాళ్లు



మహబూబ్‌నగర్ జిల్లా మహిళా ఉద్యమ నిర్మాతల్లో ఎస్ఎస్ లక్ష్మీదేవమ్మ ఒకరు. ఉమ్మడి జిల్లా మహిళా కార్యదర్శిగా ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు నడిపారు. 1983 ప్రాంతంలో జిల్లాలో దళాలుగా ఏర్పడి డబ్బు, అంబలి కేంద్రాలకు సహాయ సహకారాలు అందించారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళా కూలీల చేత తక్కువ వేతనంతో పనిచేయించుకునే భూస్వాముల చేత వేతనాలు పెంచదానికి ఉద్యమం చేసి విజయం సాధించారు. వ్యక్తిత్వం, ఆత్మగౌరవం రెండు కళ్లుగా భావించే ఆమె మహిళా లోకానికి మణిరత్నం లాంటివారని చెప్పవచ్చు.ఆమె పుట్టింది వనపర్తి అయినా...ఉమ్మడి జిల్లాలో మహిళా ఉద్యమాలు నడిపారు.ఉద్యమాలు సామాజిక చైతన్యం కల్గిన లక్ష్మీదేవమ్మ శుక్రవారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు.ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.ఆమె కుమారులు అర్జున్ డాక్టర్ ఉదయ్ కుమార్ ,ఆమె బంధుమిత్రులు ,ఆమె చెల్లెలు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె మృత దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పజెప్పారు.ముందుగా సభకు సీపీఐ(ఎం)జిల్లా కమిటీ పద్మ అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలోయుటీఎఫ్ నాయకులు మోతుకూరి నరహరి,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లులక్ష్మి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,ఎన్‌పి వెంకటేష్, ఓబేదుల్లా కోత్వాల్, సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, నాగిరెడ్డి, అరుణజ్యోతి, ఆశలత, రిజ్వాన్, విశాలక్ష్మి, రామ్‌దాస్,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు,గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, కురుమూర్తి, సీనియర్ నాయకులు ఆర్. రాంరెడ్డి ఆర్. శ్రీనివాసులు, కందికొండ గీత నాగిరెడ్డి ,కిల్లె గోపాల్ ,నాయకులు కందికొండ మోహన్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గ్రామ గ్రామాలు తిరిగి చైతన్యం చేశారు

లక్ష్మీదేవమ్మ పదవుల కోసం ప్రజల కోసం బతికారు. ప్రజా జీవితాలు మెరుగ్గా ఉండాలని ఆమె తలించేవారు. కమ్యూనిస్టుగా పనిచేయడమే ఒక త్యాగం. ఆమె జీవితం ఉద్యమాల కోసం అర్పించింది. సంపాదన కోసం కాదు త్యాగాల కోసం పనిచేసిన ఆమె కార్మిక వర్గదృక్పదం కల్గి ఉన్నారు.దేశం కోసం పనిచేసిన త్యాగధనులు లక్ష్మీదేవికి నివాళి అర్పిస్తున్నాం.

ఆర్. రాంరెడ్డి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు

అమ్మ లక్ష్మీదేవమ్మ చేతి అన్నం తిన్నాం.

బెక్కెం జనార్ధన్, పీపీ మహబూబ్‌నగర్

[illegible] తర్వాత కూడా తన దేహాన్ని మెడికల్ కళా[illegible]

అమ్మ జీవితం విలువలతో కూడినది

అమ్మ జీవితం విలువలతో కూడినది. ఆమె జీవితం నాటికి నేటికీ ఏనాటికైనా మాకు ఆదర్శంగా నిలుస్తోంది.ఆమె త్యాగం నిబద్ధత మాకు స్ఫూర్తిగా ఉంటుంది.ఆమె మా కుటుంబం పట్ల చూపిన ఆదరాభిమానాలు, ప్రేమ పార్టీపై కూడా చూపేవారు. ఆమే లేని లోటు మాకు పూడ్చలేనిది.

అర్జున్,కుమారుడు న్యాయవాది

మరణం చాలా బాధకరం

లక్ష్మి దేవమ్మ మరణం చాల బాధకరం. జిల్లాలో రాష్ట్రంలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసి చైతన్యం చేశారు. ఆమే లేక పోవడం సమాజానికి తీరని లోటు.

రాందాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు



మా అమ్మ జ్ఞాపకం వస్తోంది

లక్ష్మీదేవమ్మ అంటీని చూస్తే... నాకు మా అమ్మ జ్ఞాపకం వస్తోంది. మా నాన్న కందికొండ రామస్వామి, శ్రీహరి ఇద్దరికి మంచి ఉద్యమ స్నేహం ఉండేది.నన్ను ఉద్యమంలో పనిచేయాలని చెబుతుండేవారు. ఇప్పుడు లక్ష్మీదేవమ్మ నాతో ఎప్పుడు చనువుగా ఉండేది. ఆమె మరణించిందంటే నేను నమ్మలేకపోతున్నాను.

గీత, ఐద్వా రాష్ట్ర నాయకురాలు

తరమెల్లిపోతుంది... త్యాగాల స్వరమాగిపోతుంది

తరమెల్లి పోతుంది. త్యాగాల స్వరం ఆగిపోతుంది. అనే గోరటి పాట నిజమైని తెలుస్తోంది. త్యాగధనులు మన మధ్య లేకపోయినా.. వారిని ఆదర్శంగా తీసుకోవాలి. మొన్న సీతారాం ఏచూరి, నిన్న లక్ష్మీదేవమ్మ మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని నష్టం.వీరి ఆదర్శ జీవితం మనకు ఉత్తేజాన్ని ఇస్తుంది. కమ్యూనిస్టులు లక్ష్మీదేవమ్మలాగా ఉండాలని ఆమె జీవితం తెలియ చేస్తుంది. ఆమె 70 ఏళ్ల పాటు కమ్యూనిస్టుగా పనిచేయడమంటే సాహసమే.

నాగిరెడ్డి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు

అమ్మ రాజీ లేని పోరాటాలు చేశారు.

ఎన్‌పి వెంకటేష్, ప్రముఖ న్యాయవాది, మహబూబ్‌నగర్

అమ్మ లక్ష్మీదేవమ్మ రాజీలేని పోరాటాలు చేసింది. ముఖ్యంగా చిన్నాన్న శ్రీహరి సైతం ఎక్కడా వెనక్కి తగ్గలేదు. రాజీ పడిఉంటే వారిద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యి ఉండేవారు. హక్కుల కోసం తప్ప ఆస్తుల కోసం వారు పనిచేయలేదు. మేము ఎప్పుడు వనపర్తి చిన్నమ్మని పిలిచేవారం. ఆమె ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి.

కులమత రహిత సమాజం కోసం ఆమే పోరాదారు.

లక్ష్మీదేవమ్మ పట్ల నేను నాలుగు అంశాలు గమనించాను. ముఖ్యంగా కులమత రహిత సమాజం కోసం మాట్లాడే కమ్యూనిస్టులు నిజ జీవితంలోనూ.. ఆచరిస్తారని తెలుస్తోంది. ఆమె ఒక రచయితగా చదువరిగా ఎల్లప్పుడు పరిపక్వత కల్గిన మహామనిషిగా ఉండేది. కుటుంభంలో అందరితో క్లోజ్‌గా ఉండేది. ఆమ్మది ఒక గోప్ప జీవితం అని చెప్పవచ్చు.

రిజ్వాన్, మనుమడు



కుటుంబాలను ప్రేమగా పలకరించేవారు

కుటుంబ సభ్యులను ఆమే ప్రేమగా పలకరించేవారు. కుటుంభ సభ్యులను సంఘంలోకి తెస్తున్నారా అని అడిగేవారు. వారికి ప్రోత్సాహమిచ్చేవారు. అందరిలో ఒకరిగా ఉండి పలక రింపులో ప్రేమ అనురాగం కనిపించేది. మహిళా సామాజిక ఉద్యమాలలో కీలకంగా పనిచేసి సమసమాజాన్ని నిర్మించడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి.

పుట్ట ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

అరుణ పార్టీలోకి రావడం ఆమె వల్లనే..

మా సతీమణి అరుణ ఐద్వా ,కేవీపీఎస్ ప్రజాసంఘాలకు రావడానికి కారణం లక్ష్మీదేవమ్మనే. ముఖ్యంగా మహిళా ఉద్యమంలో ఆమె కీలక పాత్ర పోషించారు.కోస్గిలో మైనర్‌పై అత్యాచారానికి పాల్పడిన వారిని శిక్షించాలని ఎస్పీకి ఫిర్యాదు చేసింది.ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ వచ్చి ఆందోళన చేసే వారు.ఆమె ఎన్నుకున్న లక్ష్యం కోసం మనం పోరాటాలు చేయడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి.

ఎ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

పార్టీ శిక్షణ వల్లనే లక్ష్మీదేవమ్మ ఎదిగారు

పార్టీ నేర్పిన క్రమ శిక్షన వల్లనే ఆమే ఉత్తమ మహిళగా ఎదిగారు.ఆమే నాకు మంచి స్నేహితురాలే గాకుండా సామాజిక ఉద్యమాలలో ఆమే అనేక పోరాటాలు చేశారు. ఆమే లేకపోవడం తీరని లోటు.

విశాలాక్షి ఐద్వా రాష్ట్ర నాయకురాలు

లక్ష్మీదేవిలో ఎన్నడూ కోపం చూడలేదు.

నేను లక్ష్మీదేవిలో ఎన్నడూ కోపం చూడలేదు. ఆమె మాటల్లో ప్రోత్సాహం కనిపిస్తోంది. ఆమెకు ముందు చూపు ఎక్కువ. ఆమె మరణం నేను ఊహించుకోలేక పోతున్నాను.

అరుణజ్యోతి, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు

మాటలు కాదు ఆమె చేతల ద్వారా పని చేసి నిరూపించారు.

లక్ష్మీదేవమ్మ మాటలు కాదు చేతల ద్వారా తన చిత్తశుద్ధిని నిరూపించేవారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం ఆమె 10 రోజుల పాటు తిరిగి ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. ఉమ్మడి జిల్లాలో కరువు తాండవిస్తున్న సమయంలో అంబలి కేంద్రాలు పెడితే మహిళా దళాల ద్వారా సహకరించింది. కుటుంబం సైతం సీపీఐ(ఎం) పార్టీ వైపు ఉండటం ఆమె విలక్షణ జీవితానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

కిల్లె గోపాల్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు

అమ్మమ్మ ఆప్యాయత అనురాగాలు మరచిపోలేం.

అమ్మమ్మ ఆప్యాయత అనురాగాలు మరచిపోలేం. ముఖ్యంగా అమ్మమ్మ చేతి వంట కమ్మగా ఉండేది. ఆ రుచులు ఇక మాకు దొరకవు. ఆమె మించి చనువు మాకు ఎక్కడా దొరకవు. నేను విద్యార్థి దశలో అమ్మమ్మ చెబితే తప్ప వేరే ఎవరికి వినేదాన్ని కాదు. ఆమె చనిపోయిందంటే నాకు నమ్మశక్యంగా లేదు.

మమత, మనమరాలు



లక్ష్మీదేవమ్మలా మనం ఎదగాలి

మనం మహోన్నత వ్యక్తి లక్ష్మీదేవమ్మలా ఎదగాలి. వనపర్తి నుంచి నేను రాష్ట్ర కమిటి సమావేశాలకు వస్తే. సంతోశించేది.మనం ఆమే అడుగు జాడల్లో నడవడమే నిజమైన నివాళి.

లక్ష్మి వనపర్తి, ఐద్వా నాయకురాలు

డిగ్రీలు చదువకున్నా, మానవ జీవితాలను చదివింది

డిగ్రీలు చదువకున్నా..ఆమే సామాజికంగా డిగ్రీలు చదివినట్లే. సమాజాన్ని చదివారు. మక్సిమ్‌గోర్కి కథల మాదిరిగా ఆమే జీవితం అద్భుతంగా ఉంది. ఉత్తమ కమ్యూనిస్టులకు ఉండాల్సిన లక్షణాలు అన్ని ఉన్నాయి.అమ్మప్రేమకు వెలకట్టలేనిది. అమ్మ బాధ్యత సామాజిక బాధ్యతలను రెండు ఒకే విదంగా నిర్వహించిన లక్ష్మీదేవమ్మ లేకపోవడం మనకు తీరని లోటు.

గడ్డెన్న ప్రజాశక్తి అసోసియేషన్ ఎడిటర్

ఐద్వాలో కీలకంగా పనిచేశారు

ఐద్వా ఉద్యమంలో లక్ష్మీదేవమ్మ కీలకంగా పనిచేశారు. మహిళాసంఘాన్ని నడిపి వారిని చైతన్యం చేయడంలో కీలకంగా పనిచేశారు. ఆకలి నిర్మూలనకు కమ్యూనిజమే పరిష్కారమని నమ్మి ఉద్యమాలు నడిపారు. ముఖ్యంగా కలవారి ఇంటో ఉండి సాధారణ జీవితం నడిపారు లక్ష్మీదేవమ్మ.

వర్థం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

మమ్ములను సొంత కుమారులుగా చూసింది

నేను 1993లో ఫుల్‌టైమ్ కార్యకర్తగా వచ్చాను అదే సమయంలో లక్ష్మీదేవమ్మ మమ్ములను సొంత కొడుకుల మాదిరిగా చూసింది. ఆమెను చూస్తే ఒక మానవతావాదిగా ఉద్యమ నాయకురాలిగా కనిపిస్తోంది. ఆమే జీవితం త్యాగాలతో కూడుకున్నది. చివరికి ఆమే చనిపోయిన తర్వాత కూడా దేహాన్ని మెడికల్ కళాశాలకు ఇవ్వడమే త్యాగనిరతికి నిదర్శనం.

ఎన్ కురుమూర్తి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

కమ్యూనిస్టుల జీవితాలు సమాజానికి వెలుగు లక్ష్మి దేవమ్మ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎస్ లక్ష్మీదేవమ్మ శుక్రవారం హైదరాబాదులో మరణించగా శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయానికి ఆమె పార్థివ దేహాన్ని తీసుకురాగా పార్టీలకతీతంగా ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ప్రముఖ అడ్వకేట్ పి పి బేక్యం జనార్ధన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఎంపీ వెంకటేష్ , ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ,ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి ,రాష్ట్ర నాయకులు ఆశాలత సీపీఐ(ఎం) ఉమ్మడి జిల్లా కార్యదర్శులు ఏ రాములు ,పర్వతాలు, వెంకట్రామిరెడ్డి ,పుట్ట ఆంజనేయులు ,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్ రామ్‌రెడ్డి ,రాందాస్ నాగిరెడ్డి కందికొండ గీత , కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, సీపీఐ నాయకులు విల్సన్, ప్రముఖ విద్యావేత్తలక్ష్మణ్ గౌడ్ తదితరులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.చివరికి తన పార్థివ దేహం కూడా సమాజానికి ఉపయోగపడాలని కోరుకునే మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాలకు ఆమె పార్థివ దేహాన్ని ఆమె కుమారులు అర్జున్ డాక్టర్ ఉదయ్ కుమార్ ,ఆమె బంధుమిత్రులు ,ఆమె చెల్లెలు తమ్ముళ్లు పార్టీ నాయకులు అప్పజెప్పారు.

లక్ష్మీదేవమ్మకు ఘన నివాళి :ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన లక్ష్మి దేవమ్మ శుక్రవారం మధ్యాహ్నం చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం మహబూబ్ నగర్ పట్టణం జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలోని సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో ఉంచిన ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. పి వెంకటేష్, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి, పుట్ట ఆంజనేయులు, పద్మ చంద్రకాంత్ ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటు



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ జి శ్రీనివాసులు స్తూపం వద్ద ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి జిఎస్.గోపి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఏచూరి కీలకపాత్ర పోషించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ప్రణాళికలు, ఉద్యమాలను నిర్మించేందుకు దిశా నిర్దేశం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వెంకటేష్, రమేష్, అజయ్, శ్రీనివాసులు ,అంజి, చందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ లక్ష్మీదేవమ్మకు ఘన నివాళి

నవతెలంగాణ -వనపర్తి

క్రామెడ్ లక్ష్మీ దేవమ్మకు శనివారం హైదరాబాద్‌లో ఆమె కుమారుడు అడ్వకేట్ అర్జున్‌తో కలిసి సీపీఎం వనపర్తి జిల్లా కార్య దర్శి ఎండి. జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.



జోహార్లు అర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్

అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

- విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని అప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణయే మన భవిష్యత్ తరాలకు పునాదులు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందన్నారు. మనం ప్రతి ఒక్కరం మహానుభావుల ఆశయాల సాధన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహం వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ నాయకులు భాస్కర్, నాగరా, కోటి, శ్యాం, మండల నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, భానుప్రకాష్‌రెడ్డి, రవీందర్ నాయుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను అమరచింత, ఆత్మకూరు మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు గ్రహీతలు మరింత ఉత్సాహంతో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు ఇవ్వడంతో పాటు సీపీఎస్ఎస్ రద్దుచేసి ఓపీఎస్ ఇవ్వాలని, వెంటనే పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు అమరేంద్రరెడ్డి, సీజీ విష్ణు, ఎంఈఓ భాస్కర్ సింగ్, జిహెచ్ఎం బాలరాజ్, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సస్పెండ్

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్. రాజేంద్రప్రసాద్ (పీసీ.నెం.2456)ను సస్పెండ్ చేస్తు శనివారం ఎస్పీ రావుల గిరిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ ఉత్తర్వుల మేరకు వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ విధులకు వెళ్లాలని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌కు సూచించాడు. ట్రాఫిక్ డ్యూటీకి వెళ్లనని వాగ్వాదానికి దిగిన కానిస్టేబుల్ ఎస్సై లాప్‌టాప్‌ను ధ్వంసం చేశాడు. దీంతో ఎస్సై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ వ్యవహారంపై కొత్తకోట సీఐ విచారణ జరిపి ఎస్పీకి నివేదిక అందజేశాడు. దీంతో ఎస్పీ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశాడు. ఎవరైనా విధుల్లో అలసత్వం వహిస్తే శాఖపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

హెచ్ఐవీపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సొసైటీ సభ్యులు

నవతెలంగాణ- మదనాపురం

మండలంలోని దుప్పల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం హోప్ ఎన్జీఓ స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ అధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కళావతి మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ ముఖ్యంగా నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. రక్త మార్పిడి, సూదులు, సిరంజీలు, తల్లి నుండి బిడ్డకు, అసంరక్షిత లైంగిక సంపర్కం ద్వారా వస్తుందన్నారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, స్వచ్ఛద సంస్థ సిబ్బంది సుప్రియ, కల్పన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని సూగురు గ్రామానికి చెందిన మండగిరి పెద్దోళ్ల పకిరయ్య ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు మృతుడి అల్లుడు వెంకటయ్యకు శనివారం నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహనాయుడు, నాయకులు రాములు, హుస్సేన్, చెన్నామోని అంజి, ఎర్రవటి రాజు, కుమ్మరి ఎల్లస్వామి, ట్రాక్టర్ వెంకటయ్య, కుమ్మరి ఉశన్న తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ లక్ష్మీదేవమ్మకు కన్నీటి వీడ్కోలు

- ఐద్వా జిల్లా కమిటీ, సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

నవతెలంగాణ-వనపర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ లక్ష్మీదేవమ్మకు ఐద్వా జిల్లా నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె మరణించడం చాలా బాధాకరమన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ నగర్‌లో లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి, సీనియర్ నాయకురాలు సుగుణమ్మ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిచారు. అనంతరం జిల్లా కార్యదర్శి లక్ష్మీ మాట్లాడుతూ (ఐద్వా)లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల శ్రేయస్సు కోసం కష్టపడి పని చేశారన్నారు. వనపర్తి సంస్థానంలో పుట్టి బాల్యం మొత్తం వనపర్తిలోనే గడిపారన్నారు. చిన్నప్పటి నుంచి విప్లవ సిద్ధాంతాలతో నడిచిన వ్యక్తి లక్ష్మీదేవి అన్నారు. కామ్రేడ్ శ్రీహరిని పెళ్లి చేసుకున్న తర్వాత హైదరాబాదుకు మారారని తెలిపారు. జిల్లాలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఆమె కార్యకర్తలు, నాయకులపై చూపిన ప్రేమ అభిమానం మరువలేదని వారు కొనియాడారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉద్యమంలో కీలకంగా పని చేశారని ఆమె ప్రతి మండలానికి గ్రామ గ్రామాన మహిళలను చైతన్య పరచటంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, సహాయ కార్యదర్శి ఉమా, రేణుక, సుగుణమ్మ, వసంత, శివమ్మ, సావిత్రి, లక్ష్మి, కాంతమ్మ,జ్యోతి, జయమ్మ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు, సభ్యులు



వనపర్తిలో లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ పట్టణ కమిటీ సభ్యులు

సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

కామ్రేడ్ ఎన్.ఎస్.లక్ష్మీదేవమ్మకు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పుట్ట ఆంజనేయులు, సీపీఎం పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, సీపీఎం సీనియర్ నాయకులు వి.నాగేశ్వర్, కామ్రేడ్ అమరజీవి ఎన్.ఎస్. లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ గారు సీపీఎం ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులుగా ఐద్వా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, 1987లో ఆకలి చావులు సంభవించినప్పుడు అంబలి కేంద్రాలు పెట్టి ఆకలి జిల్లాను ఆదుకున్నారని కొనియాడారు. కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ గారు కొల్లాపూర్ తాలూకా, వనపర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి తాలూకాల్లో ఎక్కువగా పర్యటనలు చేసి మహిళలను చైతన్య పరిచిందని వివరించారు. ఆమె ఆప్యాయత అనురాగంతో పార్టీ కుటుంబాల మహిళలు ఐద్వాలో చురుకుగా పనిచేసేవారన్నారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలుగా లీగల్ సెల్ కన్వీనర్ గా పనిచేశారని, ఆమెకు వనపర్తి తల్లిగారి పుట్టిన ఊరు కాబట్టి ఎక్కువగా ప్రేమానురాగాలు ఉండే వన్నారు. ఆమెకి ఇచ్చే నిజమైన నివాళి ఆమె ఆశయం మార్క్సిజం – లేనినిజం కోసం పై విశ్వాసంతో పనిచేయడమే మన కుటుంబాలను పార్టీ వైపు నిలబెట్టడమే ఆమెకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.లక్ష్మి, నాయకులు రేణుక, నందిమల్ల రాములు, జి.బాలరాజు, రాబర్ట్, జి.బాల స్వామి, గంధం గట్టయ్య, డి.శ్రీనివాసులు ఏ.రమేష్, ఏ.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాటం మహోజ్వల ఘట్టం: సీపీఐ

నవతెలంగాణ- పాన్‌గల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టమని సీపీఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు ఉద్ఘాటించారు. శనివారం వనపర్తి జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పానగల్ మండలం కేతేపల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేతేపల్లి, తెల్లరాల్లపల్లిలో అరుణ పతాకాలను ఆవిష్కరించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మహినుద్దీన్, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సోయబుల్లా ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయరాములు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి.కళావతమ్మ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తిని ప్రజల్లో రగిలించేందుకు ఈ నెల17వ తేదీ వరకు జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ నుంచి ముక్తి కోసం సీపీఐ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగిందన్నారు. నిజాం నవాబు మద్దతుతో ప్రజాకంటకులుగా మారిన భూస్వాములు, దొరలు, జాగీరుదారులు, దేశ్‌ముఖ్‌లను కమ్యూనిస్టులు గ్రామాల నుంచి తరిమికొట్టి వారి నుంచి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. ఈ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. నిజాముకు వ్యతిరేకంగా పేదలు రైతులు సాగించిన పోరాటాన్ని బీజేపీ హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళావతమ్మ, శ్రీరాం, రమేష్, గోపాలకృష్ణ, మోష, కాకం బాలస్వామి, డంగు కుర్మయ్య, పెంటయ్య, శివకుమార్, కాకం చిన్న నారాయణ, కాశన్న, లక్ష్మీ నారాయణ, కుర్వ హనుమంతు, చిన్న కుర్మయ్య, సంతోష్, రామాంజనేయులు, సహదేవ్, రాముడు, పరశురాముడు, హుస్సేన్ పాల్గొన్నారు.



తెలంగాణ రైతాంగా పోరాట అమరులకు నివాళులర్పిస్నుత్న నాయకులు

వీపనగండ్ల ఎస్సైగా రాణి

నవతెలంగాణ- వీపనగండ్ల



వీపనగండ్ల ఎస్సైగా రాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై నందికర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఆమె ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడడమే లక్ష్యమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వీపనగండ్ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాణిని శనివారం కాంగ్రెస్ మండల నాయకులు పోలీస్‌స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్‌రెడ్డి, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య యాదవ్, మండల నాయకులు బస్వరాజ్ గౌడ్, నాయకులు చిన్నారెడ్డి, రవీందర్‌రెడ్డి, ధనుంజయుడు, వెంకట్‌రెడ్డి, నక్క విష్ణు, గోపి పాల్గొన్నారు.

నిమజ్జనంలో పోలీసుల సూచనలు పాటించాలి

- ఎస్సై నరేందర్



నవతెలంగాణ- ఆత్మకూరు

గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ నిమజ్జనంలో పోలీసుల సూచనలు పాటించాలని ఎస్సై నరేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించేటప్పుడు డీజేలకు అనుమతులు లేవన్నారు. తక్కువ శబ్దం వచ్చే లౌడ్ స్పీకర్లు అమర్చుకోవలన్నారు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం కండిషన్‌లో ఉందా, లేదా అనేది ముందుగానే చెక్ చేసుకోవాలని వాహనం నడిపే డ్రైవరుకు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించకుండా చూడాలన్నారు. ఊరేగింపుల్లో ఏలాంటి రాజకీయ, రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు చేయ రాదని, ఎవరూ కర్రలు, మండే పదార్థాలు, ఇతర ప్రమాదకర వస్తువులు వినియోగించరాదన్నారు. నిబంధనలు పాటించకుంటే చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

అన్నదాన కార్యక్రమం



అన్నదానం చేస్తున్న యూత్ సభ్యులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో గాంధీ నగర్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం దగ్గర గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎస్.నిరంజన్‌గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధి లోని మోట్లపల్లి గ్రామంలో శనివారం ఐఎఫ్‌టీయూ ఆధర్యంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని, ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన మరియు నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, జిల్లా ఉపాధ్య క్షులు జి.చెన్నయ్య, మండల నాయ కులు పేతూరు శ్రీను, శంకర్, గ్రా మ నాయకులు లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్ :సీఐ



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగభూషణం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రేవల్లి మండలంలో జరిగిన చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు వనపర్తి సీఐ నాగభూషణం తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ ఈనెల 10న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి చారకొండ మల్లన్న గుడికి వెళ్లారు. దర్శనం చేసుకొని మరుసటి తిరిగి వచ్చిన వారు ఇంటికి వేసిన తాళం లేక పోవడంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తెరిచి ఉంచడాన్ని గమనించి అందులో దాచిన రూ.30 వేల రూపాయలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై కొండూరు రాము విచారణ చేపట్టారు. గ్రామంలోని సీసీటీవీ పుటేజిన పరిశీలించగా రేవల్లి మండల నాగపూర్ గ్రామానికి చెందిన కుడికిళ్ల మల్లేశ్ కదలికలను గుర్తించారు. నిందితుడి కోసం గాలిస్తుండగా శనివారం బస్టాండ్ సమీపంలో సంచరిస్తుండగా ఎస్సై అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా వెంకటేశ్ ఇంటికి వేసిన తాళాన్ని ఇనుప రాడ్డుతో పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.30 వేల రూపాయలు, అలాగే జూలై నెలలో శానాయపల్లిలో రూ.80వేలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు మల్లేశ్ 2019లో సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో దొంగతనం కేసులో పట్టుబడట్లు సీఐ తెలిపారు. నిందితుడి నుంచి శానాయపల్లిలో చోరీ చేసిన రూ. 80వేలలో రూ.20 వేలు, కొంకలపల్లిలో దొంగిలించిన రూ.30 వేలలో 23,500 మొత్తం రూ.43,500 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలి


- పట్టణ ఎస్సై జయన్న

నవతెలంగాణ- వనపర్తి రూరల్

గణేష్ నిమజ్జనాన్ని పట్టణ ప్రజలు శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వనపర్తి పట్టణ ఎస్సై జయన్న తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం చేసే రోజు ఉదయం 11 గంటలకు అలంకరణ పూర్తి చేసి నిమజ్జనానికి తరలించాలని ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదన్నారు. ఇతర మతాల ప్రార్థన స్థలాల వద్ద ఎటువంటి అంతరాయాన్ని కలిగించకూడదని రోడ్డుపైన వెళ్లేటప్పుడు బాటసారులపై రంగులు చల్లకూడదని, మహిళలతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఊరేగింపులో కర్రలు, మండే పదార్థాలు ఇతర ప్రమాదకరమైన వస్తువులను ఉపయోగించరాదన్నారు. మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలను సేవించి డ్యాన్సుల్ చేయరాదన్నారు. విగ్రహాలను ఒకే చోట గంటల తరబడి ఒకే ప్రదేశంలో ఉంచి ప్రజలు, మిగతా విగ్రహాలకు ఆటంకం కలిగించకూడదన్నారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలను ఇతర తీగలను గమనించి విగ్రహానికి కానీ వాహనానికి కానీ ఎలాంటి ప్రమాదం జరగకుండా సరైన జాగ్రత్తలు పాటించాలని కమిటీ సభ్యులకు సూచించారు. నిమజ్జన ప్రదేశంలో చిన్న పిల్లలను ఈతరాని వారిని తీసుకెళ్లరాదన్నారు.

సమృద్ధిగా తాగునీరు

- ఏఈ శివానంద్



నవతెలంగాణ -మదనపురం

ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని సమృద్ధిగా అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని ఏఈ శివానంద్ తెలిపారు. ఆదివారం ఇంజనీరింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన ఇంజనీరింగ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తాగునీటిని ఫిల్టర్ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఫిల్టర్ బెడ్స్, క్లియర్ చాట్, ల్యాబ్ సదుపాయాలను నిరంతరం పరిశీలిస్తూ గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. గ్రామ గ్రామాన సర్వీస్ మనుషులను ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | సెప్టెంబర్ 15, 2024 | www.navatelangana.com



లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

భార్యను కోల్పోయిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కేటీఆర్, పలువురు ప్రముఖులు శనివారం ఆయనను కలిసి పరామర్శించి ఓదార్చారు. మండల పరిధిలోని ఆయన స్వగ్రామం ఆవంచకు మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేరుకొని శ్వేతా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. లక్ష్మారెడ్డి పిల్లలతో మాట్లాడుతూ తల్లి లేని లోటు తీర్చలేమన్నారు. ఈ కష్ట సమయంలో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దని లక్ష్మారెడ్డికి సూచించారు. కేటీఆర్ వెంట ఎర్రవల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బాల్క సుమన్, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దయాకర్ రెడ్డి, నాయకులు వేణు గోపాల్ గౌడ్, స్వామి, హుస్సేని, మోహన చారి ఉన్నారు.

నాగర్‌కర్నూలులో గణపతి నవరాత్రి పూజలు



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు వివిధ కాలనీలలో మహిళ, యువత, భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరానగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యూత్, బజరంగదళ్ గణేష్ ఉత్సవాలు కాలనీలో పూజలు నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో రెబల్స్ యూత్ ఆధ్వర్యం లో గత ఆరు రోజులుగా రోజు రెండు క్వింటాళ్ల అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు సుభాష్ గౌడ్ తెలిపారు. బజరంగ్ దళ్ వినాయక మంటపం వద్ద పూజలు పూజారి గోమటం మురళి మోహనాచార్యులు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బాబు రావు, జెట్టి ధర్మరాజు, జ్యోతి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులు మహిళలు చిన్నారులు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు కోలాటాలు వేశారు. నాగనూల్ రోడ్‌లోని నిమ్మభాయ్ గణపతి వద్ద మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. సంత బజారులో మహిళలు ప్రత్యేకంగా స్వామి వారికి నైవేద్యాలు సమర్పణ చేశారు.

పౌర హక్కుల సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-అచ్చంపేట

ఖమ్మం జిల్లా మణుగూరులో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ రావులతోపాటు 14మందిని ఆ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో-కన్వీనర్ ఎడ్ల అంబయ్య, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ గోరటి నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమ్రాబాద్ మండలం మన్ననూరు అంబేద్కర్ గ్రంథాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత వారం రోజుల క్రితం భద్రాది కొత్తగూడెం జిల్లా రఘునాథపాలెం అటవీ పరిసర ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నిజ నిజాలు సేకరించి బయటి ప్రపంచానికి తెలియజేయాలని కార్యక్రమంలో భాగంగా అక్కడికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకొని నిర్బంధించడం సరైంది కాదన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించి ప్రజా పాలన కోసం కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. నమ్మి నానపోస్తే పుచ్చి బూరెలైనట్ల సామెత మాదిరిగా పాలన ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రజాపాలన సాగించాలని కోరారు.

సమాజంలో కనిపించే దేవుళ్లు మన గురువులు

- లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీను



నవతెలంగాణ-కందనూలు

ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం పీబీఆర్ కన్వెన్షన్ హాల్ నాగోల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 ఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహిచారు. ఈ సందర్భంగా చీఫ్ గెస్ట్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు, వైస్ గవర్నర్ డా.మహేందర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను మాట్లాడుతూ మన తలరాత రాసేది బ్రహదేవుడు అయితే మనలను జీవితాన్ని తీర్చి దిద్దే వారే ఉపాధ్యాయులు, అటువంటి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం మన లయన్స్ క్లబ్‌కి ఎంతో గర్వ కారణమన్నారు. మొత్తం 80 క్లబ్బుల నుంచి 150 మంది గురువులను శాలువాలతో సన్మానిచ్చి, మెమోంటూలు అందిచారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా కె.వెంకట్ లక్ష్మి, బూసిరెడ్డి శ్రీదేవిలకు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం చేసి మెమోంటోలు ఇచ్చారు. కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ ప్రేమాకుమార్ రెడ్డి, జోన్ చైర్మన్ శివ శ్రీను పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో సంతోష్ నగర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణానాథుని దగ్గర బిజినేపల్లి మండలం ఎస్సై నాగ శేఖర్ రెడ్డి దంపతులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ నగర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు, గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు జశ్వంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, శివ, మల్లయ్య, పవన్, మహేష్, వినయ్ కుమార్, మల్లేష్, సురేష్, శివకృష్ణ, శ్రీకాంత్, చరణ్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సెమీఫైనల్‌కు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాల బాలికల జట్లు



నవతెలంగాణ-కందనూలు

ఖో ఖో రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్-14 బాల బాలికల జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖో ఖో సంఘం సంయుక్త కార్యదర్శి సామ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమీఫైనల్‌కు చేరుకున్న జట్ల క్రీడాకారులను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి జిఏ.విలియం అభినందించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంలోని మౌలాలి హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్‌లో జరుగుతున్న అండర్-14 ఖో ఖో రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర జట్టు నల్గొండ, కరీంనగర్, హైదరాబాద్ జట్లపైన గెలిచి సెమిఫైనల్‌కు చేరుకునాయని బాలికల జట్టు నిజామాబాద్, మెదక్ జట్ల పైన గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ యాదవ్, మొగులాల్, కృష్ణ, దోమర్ల నిరంజన్, వెంకటేష్, చక్రవర్తి, ప్రశాంత్, రూప, భాస్కర్, మన్యం, పాల్గొన్నారని తెలిపారు.

రెండో విడతలోనైనా..

కసిరెడ్డికి మంత్రి పదవి దక్కేనా..?

- ఇటీవల ప్రభుత్వ పదవుల కేటాయింపులో సైతం మొండి చెయ్యి
- అసంతృప్తితో కొనసాగుతున్న ఎమ్మెల్యే అనుచరులు

నవతెలంగాణ-కల్వకుర్తి

ఉమ్మడి జిల్లాలో సీనియర్ ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రెండో విడత మంత్రివర్గ విస్తరణలోనైన మంత్రి పదవి దక్కుతుందా అనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతుంది. ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉంటే ముగ్గురికి మంత్రివర్గంలో స్థానం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాలు ఉంటే కేవలం ఒకే ఒక్కరికి మంత్రి పదవి కట్టబెట్టడం పట్ల పలువురు పలువురు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో రెండుసార్లు స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పనిచేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని అందరూ ఆశించినప్పటికీ మొదటి విడతలో మంత్రి పదవి దక్కలేదు. మరోసారి రెండో విడత మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో కసిరెడ్డి నారాయణరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నియోజవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గట్టిగా కోరుతున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నారాయణరెడ్డికి మంత్రి పదవి చేయాలని కోరినట్లు సమాచారం. గత 20ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కసిరెడ్డి నారాయణరెడ్డి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ఆయనకు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గంతో పాటు అన్ని ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ప్రభుత్వ కమిటీలలో సైతం ఎమ్మెల్యే కసిరెడ్డికి మొండి చేయి..!

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక కమిటీలను ప్రకటించింది. అందులో సీనియర్ నాయకుడైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎలాంటి పదవి కట్టబెట్టకపోవడంతో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు ఆయన ముఖ్య అనుచరులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి ఒకేసారి గెలుపొందిన ఎమ్మెల్యేలకు వివిధ కమిటీలలో స్థానం కల్పించిన ప్రభుత్వం రెండుసార్లు ఎమ్మెల్సీ, మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎలాంటి పదవి ఇవ్వకపోవడం పట్ల నాయకులు పెదవి విరుస్తున్నారు. ప్రజా ప్రతినిధుల పనితీరు ఆధారంగా పదవులు కేటాయిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతున్నారు.

విప్లవ కిరీటం ఏచూరికి ఘన నివాళు



నవతెలంగాణ-వంగూరు

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జనం మెచ్చిన నేత, ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు మేధావి, రాజకీయ విశ్లేషకులు, రాజకీయ పార్టీలకు దిశా నిర్దేశం మార్గం చూపిన మహోన్నాథుడు, కష్టజీవుల రాజ్యం కోసం నిరంతరం పరితపించిన సీపీఐ(ఎం) ఉద్యమ నేత సీతారాం ఏచూరికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని దేశ ప్రజలకు అంకితమిచారు, వారికి విప్లవ జోహార్లు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు చింతా ఆంజనేయులు, వంగూరు మండల కార్యదర్శి బి.బాలస్వామి, మండల కమిటీ సభ్యులు బి.శివరాములు, వివైల సంఘం మండల అధ్యక్షులు బిరామస్వామి, జి.శ్రీనివాసులు, డిండి బాలస్వామి, రైతు సంఘం నాయకులు పి.యాదయ్య, మురళి, లింగయ్య, కార్మిక నాయకులు గడ్డం చంద్రయ్య, రవి, జగన్, నందు, రమేష్, రజక సంఘం నాయకులు లట్టుపల్లి సాయిలు, బండపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.



అన్ని రంగాలలో సాధించడానికి చదివే ముఖ్యం

- నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు

నవతెలంగాణ-అచ్చంపేట

నేటి సమాజంలో అన్ని రంగాలలో రాణించడానికి చదివే చాలా ముఖ్యమని, కేవలం చదువుతూనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేద విద్యార్థులు కచ్చితంగా గమనించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లం గొండ రాజు అన్నారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మారుమూల పల్లెల్లో, ఏజెన్సీ గ్రామాలలో నిరక్షరాస్యతను రూపుమాపడానికి తల్లిదండ్రులైన ఎల్లమ్మ, నరసింహ జ్ఞాపకార్థంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ఆదివాసిల సమస్యలపైన కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. లింగాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల సదుపాయాల కోసం, నిరుపేద విద్యార్థుల చదువు కోసం చేయూతను అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ కృషి చేస్తున్నారని తెలిపారు.

యువతి హత్య దోషికి జైలు శిక్ష

నవతెలంగాణ - బల్మూరు

పెళ్లి పేరుతో మోసం చేసి ఓ యువతిని హత్య చేసిన సంఘటనలో దోషికి జైలు శిక్ష పడినట్లు బల్మూరు ఎస్సై గురుస్వామి శనివారం తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం.. ఈనెల 7న గుర్తు తెలియని యువతి శవం మండల కేంద్రం బల్మూరులోని ఊర చెరువులో ఉన్న సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా పూర్తి వివరాలు తెలిసినట్టు తెలిపారు. మృతురాలు రెడమోని అనూష(22) తండ్రి రాములు హైదరాబాదు నాగోల్‌కు చెందిన యువతిగా గుర్తించారు.

మండల కేంద్రం బల్మూరుకు చెందిన సొంటె శివరాములు తండ్రి స్వామి 21సంవత్సరాలు. వీరిద్దరూ గత ఎనిమిది నెలలుగా ప్రేమించుకుని పెళ్లి చేసుకుందామని ఒకే రూములో నాగోల్‌లో నివాసం ఉంటున్నారు. ఇంతలోనే ఒకరిపై ఒకరికి మనస్పర్థలు వచ్చి శివరాములు బల్మూరు గ్రామానికి వచ్చి ఉన్నాడు.

మృతురాలు అనూష అతనికి ఫోన్ చేసి నన్ను తీసుకెళ్లాలని బలవంత పెట్టడంతో ఒక రోజు వెళ్లి తన బైక్‌పై బల్మూరు మండలానికి తీసుకు వచ్చి మండల పరిధిలోని మైలారం మీదుగా బల్మూరు ఊర చెరువుకు వచ్చి అక్కడ మృతురాలు అనూషను గొంతు నులిమి చంపి నీళ్లలో పడేసినట్లు నిందితుడు ఒప్పుకోగా శనివారం కొల్లాపూర్ కోర్టులో హాజరుపరచగా కల్వకుర్తి సబ్ జైలుకు నిందితున్ని పంపించినట్లు తెలిపారు.

రక్తహీనతతో మూగ జీవాల రోదన

- రెండేళ్లుగా సరఫరా కాని మందులు
- గొర్రెల మేకల పెంపకదారులపై భారం

నవతెలంగాణ-అచ్చంపేట

గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు ప్రభుత్వం ప్రతి ఏడాది జనవరి, జూన్, జూలై నెలలో పశు సంవర్ధక శాఖ అధికారులు జీవాలకు నట్టల నివారణ మందులు తాగిస్తారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం నటల నివారణ మందులు పశు సంవర్ధక శాఖకు సరఫరా చేయడం లేదు. దీంతో రక్తహీనతతో మూగజీవాలు బోధిస్తున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో గొర్లు మేకల పెంపకదారులు నటల నివారణ మాత్రలు మందులు ప్రవేటు మెడికల్ షాప్‌ల వద్ద కొనుగోలు చేస్తూ ఆర్థిక భారం మోస్తున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 20 మండలాలు 461 గ్రామపంచాయతీలో పరిధిలో 9లక్షల 67 వేలు గొర్రెలు ఉన్నాయి. 3లక్షల పైగా మేకలు ఉన్నాయి. సంవత్సరానికి రెండుసార్లు నక్కల నివారణ మాత్రలు తాపించాలి. తాపించకపోవడం వలన నక్కలు మూగజీవాల కడుపులో పెరిగి వాటి రక్తాన్ని తాగుతాయి.దీని ద్వారా వివిధ రోగాల బారిన పడి మృత్యువాత పడతాయి. గొర్లు, మేకల పెంపకదారులు ఎన్నిసార్లు వైద్య అధికా రులను అడిగిన ప్రభుత్వ నుంచి రాలేదని చెప్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నక్కల నివారణ మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



రైతులు కొనుగోలు చేస్తున్నారు..

గొర్రెలు ప్రధానంగా ఏడాదికి రెండుసార్లు నట్టల నివారణ మందులు తాగించాలి. గత ఏడాదిగా మందులు ప్రభుత్వం సరఫరా చేయడం లేదు. నటల మందులు తాపకపోడం వల్ల కడుపులో పెరుగుదల నిలిచిపోతుంది. గొర్లు అనారోగ్యం బారిపాడిన పడతాయి. దీంతో గోర్లు, మేకల పెంపకందారులు మందులు ప్రైవేట్‌గా కొనుగోలు చేసి తాగిస్తున్నారు.

– రమేష్, జిల్లా పశువైద్యాధికారి, నాగర్‌కర్నూల్ జిల్లా

విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

నవతెలంగాణ-మల్దకల్

మండల పరిధిలోని మేకలసోంపల్లి గ్రామంలో ఈనెల 13వ తేదీన సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తన పొలంలో విద్యుత్ వైర్లు తెగిపడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లను తొక్కడంతో పద్మనాభరావు (55) అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారము గద్వాల ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.



కేంద్ర మత్స్య గంధి యోజన పథకంతో సంఘం సభ్యులకు ఉపాధి

నవతెలంగాణ-ఊట్కూర్

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలను నింపేదించినందుకు కృషి చేస్తుందని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఏపీ, తెలంగాణ ఇన్చార్జి ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని మత్స్య సహకార సంఘం భవనం వద్ద శనివారం కేంద్ర ప్రభుత్వ మత్స్య గంధి యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనలకు అనుగుణంగా సహకార సంఘం సభ్యులు నడుచుకోవాల్సి ఉంటుందన్నారు సమావేశాలు, సర్వసభ్య సమావేశాలు, సంఘం ఆడిట్ సకాలంలో చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వమిచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని,సకాలంలో చెలించాలని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మత్స్యగంధి సహకార సంఘం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల చైర్మన్ పూల బోయిన భీమన్న, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి సంపత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను మత్స్యకారులకు అందేలా కృషి చేస్తామని,వారి కుటుంబాలకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో మత్స సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శి వసంత్ కుమార్, ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు డి.హనుమంతు, కె.శివరామరాజు, మాజీ అధ్యక్షుడు ఎం.నర్సిములు, మత్స్యగంధి సహకార సంఘం ప్రతినిధి రాధాకృష్ణ, డైరెక్టర్లు జీ.రమేష్, వసంత్, లక్ష్మప్ప పాల్గొన్నారు.



మేధాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ అరాచకం



బిజినేపల్లి : మండల కేంద్రంలోని మేధాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ అరాచకం. 10వ తరగతి విద్యార్థి అయినా కదిరి సురేందర్, తండ్రి పెద్దబురాన్, గ్రామం గౌరారం. పాఠశాలకు 10నిమిషాలు ఆలస్యంగా వచ్చాడన్న కారణంతో విద్యార్థిని కిరాతకంగా శరీరంపై దద్దుర్లు ఏర్పడే విధంగా కొట్టాడు. ప్రశ్నించిన తల్లిదండ్రులను కూడా ఆమర్యాదగా మాట్లాడుతున్నారు. మైధాన్స్ పాఠశాలను రమేష్ లీజుకు తీసుకుని నడిపిస్తున్నాడు.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తల్లిదండ్రులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. పాఠశాల గుర్తింపును రద్దుచేసి బాధ్యులైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నాగశేఖర్ రెడ్డి విద్యా ర్థి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారికి ధైర్యం చెప్పి అన్ని విధాల న్యాయం చేస్తానని తెలిపారు.

లక్కీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో లక్కీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద భక్తులు గణపతి పూజ చేశారు. అనంతరం గ్రామ ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్కీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గోవింద్, రమేష్, సాయి గౌడ్, శరత్ ఆచారి, కర్ణ, భీమ్లా నాయక్, తుపాకుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కావలి లింగయ్య కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడు తున్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బాధితు ని ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రస్తుత చికిత్స నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించేందుకు ప్రయత్ని స్తానని వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమాన్ గౌడు, నరేంద్ర చారి, కాకం శ్రీనివాసులు, హబీబ్, అజీమ్, వడ్డెర వెంకటస్వామి, కొల్లే రాములు, లచ్చ గౌడ్, చిన్నయ్య, లింగస్వామి, వెంకటయ్యలు ఉన్నారు.



పేదలకు ఉచిత వైద్యం అభినందనీయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-క్రిష్ణా

జైన మతం మందిరములో పేద ప్రజలు పిల్లలు చదువు, కోసం నిరంతరం కృషి చేస్తున్నా మందిరం కమిటీ సభ్యులు అభినందించి శనివారం ఆయన మాట్లాడారు. కృష్ణ మండలం పరిధిలోని కున్సి గ్రామంలో శివారులో కస్తూర్ రాజ్ మోక్ష ఆరాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ పరమ పూజ్య ఆచార్య విజయ్ రాజ్ తిలక్ సురీశ్వర్జి 103వ జయంతి పురస్కరించుకొని శనివారం ఉచిత ఆయుర్వేద చికిత్స, దాదాపు వేయి మంది చికిత్స నిర్వహించుకుని మందులు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచమ సిద్ధ లింగ మహాస్వాములు, డా.క్షీరాలింగా మాహాస్వాములు, శరణికుమార్ డోకా, అశోక్ కుమార్ జైన్, శివరాజ్, పిట్టల సిద్ధప్ప, సోమశేఖర్ గౌడ్, రాజ్జప్ప గౌడ, పల్లె సురేష్, నల్లె నరసప్ప, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రుబికకు సన్మానం

మల్దకల్ : మండలం అమరవాయి గ్రామానికి చెందిన ఎస్.గోకారన్న ఎస్.సువార్తమ్మ దంపతుల కూతురు ఎస్.రూబిక జాతీయ అగ్రికల్చర్ ఐకార్ విభాగంలో 383 ర్యాంక్ సాధించి, కేటగిరి విభాగంలో 48 ర్యాంక్ సాధించిన విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ కలిసి శనివారం విద్యార్థిని ఎస్.రూబిక నివాసానికి చేరుకొని శాలువతో పాటుగా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో తీన్మార్ టీమ్ జిల్లా కన్వీనర్ కొమ్ము ప్రవీణ్, మల్దకల్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు తిమ్మన్న మాదిగ, అమరవాయి గ్రామ మాజీ సర్పంచ్ భర్త జాన్,మండల మాజీ ఉపాధ్యక్షుడు బిజ్వారం దేవసహాయం, ఐకేపీ ప్రాజెక్టు కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కిష్టఫర్, రూబిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విరమించుకున్న నిరాహార దీక్షలు

నవతెలంగాణ-క్రిష్ణా

గత నేల 18న ముడుమాల్ గ్రామ కృష్ణ నది ఒడ్డున ఉన్నా యాదవేంద్ర స్వామి మఠంలో దళితుల పెళ్లి అడ్డుకుని, తలుపులు తాళం వేయడంతో చెప్పులు విడిచే చోటు పెళ్లి చేసుకున్నా ముడుమాల్ దళిత న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో చక్రపాణి అరెస్టు చేయాలనీ డిమాండ్ చేస్తూ మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు 9రోజులుగా నిర్వహిస్తున్నా రిలే నిరాహార ధీక్ష చేస్తున్న దళిత న్యాయ పోరాట సంఘాల వద్దకు ఎస్ఐ నవీద్ చేరుకొని పూజారి చక్రపాణిని నారాయణపేట డిఎస్పి ఆదేశాలు మేరకు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసి ఉన్నత అధికారుల ముందు హాజరు పరిచ్చినట్లు అయన శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్పిఎస్ జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ మాటాడాతూ దళిత పిడిత కులాలపట్ల ఈ ప్రభుత్వం వివక్ష పూరీతమైన పద్ధతిని అవలంబిస్తుందని దీనికి ముడుమాల్ సంఘటనే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో న్యాయవాది దత్తాత్రేయ, కృష్ణ, పృథ్వీరాజ్, మద్దిలేటి, నాగేష్, వెంకటేష్, హనుమతు, దేవేందరప్ప, లింగన్న, రామప్ప ఉన్నారు.

ఐదు, ఆరోవార్డుల రోడ్డుల మరమ్మత్తులు

గట్టు : మండల పరిధిలోని బల్గేరా గ్రామంలోని ఐదవ వార్డు ఆరో వార్డు రోడ్డు అస్తవస్యంగా ఉందని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారంతో మరియు ఆదేశాల మేరకు తల్లి లాంటి ఊరు (బల్గేర) కోసం దిన దిన అభివృద్దే దేయంగా నిరంతరం శ్రమిస్తూ-అహర్నిశలు కష్టపడుతున్న రామకృష్ణ నాయుడు. బల్గేర గ్రామంలోని 5వ వార్డ్ మరియు 6వ వార్డ్ లో బాణ భీమయ్య ఇంటి నుండి కుక్కల బాయ్ హనుమంతు ఇంటి వరకు కి వెళ్లే ప్రధాన రహదారి చూసి వార్డులో అస్తవ్యస్తంగా మారిన రహదారి ఇరువైపులా ముళ్ళకంపలను తొలగించి రోడ్డుకు మరమ్మతు పనులు చేశారు. రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో అపరిశుభ్రంగా ఉన్న రహదారిని కళ్ళకు కట్టినట్టుగా శుభ్రం చేశారు. అనంతరం ఇరువైపులా ట్రాక్టర్లతో మొరం వేశారు.

పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన

మల్దకల్ : మండలం పరిధిలోని అడవిరావల చెరువు గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ.. సీజనల్ వ్యాధులు అవగాహన కార్యక్రమం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలను సారధి కళాకారులు ఆట,పాట,మాటలతో ప్రజలకు అవగహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో రేలరే ప్రసాద్, హజ్రత్, కేశవులు, కృష్ణ, భూపతి, రాహుల్ పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా దస్తావేజులేఖరుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దస్తావేజులేఖరుల సంఘం సమావేశం శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా దస్తావేజులేఖరుల సంఘంను ఎన్నుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా కొంకతి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షబ్బీర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు, జాయింట్ సెక్రటరీగా తుమ్మల రవికుమార్, ట్రెజరీగా శాలి పైల్వాన్, సభ్యులుగా టి.కృష్ణ, పరశురాములు, వినోద్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీకి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దస్తవేజులేఖరుల సంఘం నాయకులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్వతమ్మకు ఘన నివాళి

గట్టు : మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకొని స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గద్వాల బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంత నాయుడు..వీరి వెంట, మాజీ సర్పంచ్ సామేలు, నల్లగంట రాముడు, దళిత బంధు రాజు దోర్నాల వీరేష్ పాల్గొన్నారు.

వినాయకుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగిపోవాలి

నవతెలంగాణ-ధరూర్

విఘ్నాలు తొలగించి ప్రజలందరికీ వినాయకుని ప్రసన్నం కలగాలని టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి వినాయకుని వేడుకున్నారు. గద్వాల పట్టణంలోని దౌదర్‌పల్లి 7వ వార్డ్ నందు బిల్డర్ రామకృష్ణ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు బిల్డర్ రామకృష్ణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులు దుర్మార్గం

- పౌర హక్కుల సంఘం నాయకులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పౌర హక్కుల సంఘం నిజనిర్ధారణ ఆరుగురు సభ్యుల బృందాన్ని మణుగూరు పట్టణ ప్రాంతాల్లోన్ని సత్యనారాయణ స్వామి టెంపుల్ దగ్గర నిర్బంధించారు, మరో ఐదుగురిని మణుగూర్ బస్టాండ్ దగ్గర అక్రమంగా అరెస్టు చేశారని అక్రమ అరెస్టులు దుర్మార్గమని పౌర హక్కుల సంఘం నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో రఘునాథ్ పల్లి ,కరిక గూడెం అడవుల్లో శనివారం జరిగిన ఎన్కౌంటర్ పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ జరిగిన ఎన్కౌంటర్ పై నిజనిర్ధారణకు వెళుతున్న సభ్యులను తెల్లవారుజామున మణుగూరు పట్టణ ప్రాంతంలో బస్సులో వెళ్తున్న ఆరుగురు సభ్యులను బస్సులోంచి కిందకు దింపి నిర్బంధించారు తెలంగాణలో బావ ప్రకటన స్వేచ్ఛకు ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జరిగిన ఎన్కౌంటర్‌పై అక్కడి వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు వెళున్న బృందంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ , ఎం.నారాయణ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,సిటీ కమిటీ బాలకృష్ణ సుదర్శన్ వెంకటేష్ ,మహబూబ్నగర్ జిల్లా కమిటీ బాలన్న మణుగూర్ ద్వారకా సెంటర్ దగ్గర పౌరహక్కుల సంఘం సహాయ కార్యదర్శి తిరుమల్ తో పాటుగా న్యాయవాది జాబాలిని కూడా అరెస్టు చేసారు. వీరందరిని అశ్వాపురం పోలీస్ స్టేషన్కు తరలించారు. అప్రజాసావమికంగా అరెస్టు చేయడాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజాస్వామ్యం చట్టవిరుద్ధం. దుర్మార్గం మణిపూర్ మరణ హోమాన్ని ఆపలేని ఈ ప్రభుత్వాలు మాట్లాడలేని ఈ ప్రభుత్వాలు శాంతియుతంగా వెళుచున్న వాళ్ళని అడ్డగించడానికి తీవ్రంగా ఖండిస్తూ పౌరహక్కుల సంఘం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండి సుభాన్. జిల్లా సహాయ కార్యదర్శి మహాదేవ్. జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేష్. విజయ భాస్కర్ రెడ్డి, తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర నాయకులు ఎస్ ప్రభాకర్, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ ఇక్బాల్ పాషా. చైతన్య మహిళా సంఘం జిల్లా నాయకురాలు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల - నారాయణపేట
ఆదివారం | సెప్టెంబర్ 15, 2024 | www.navatelangana.com

వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ ప్రారంభం

నవతెలంగాణ-ధరూర్



జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్, గోదాం, పెట్రోల్ బంక్‌ను పీఏసీఎస్ చైర్‌పర్సన్ కూర్వ మహదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరూ బ్యాంకును, పెట్రోల్ బంకు వినియోగించుకోవాలన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మన సహకార సంఘని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు. ఎరువులు, పురుగు మందులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. మనం అందరం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గద్వాల్ జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ లక్ష్మీ దేవమ్మ, ఉమ్మడి జిల్లా సహకార సంఘం అధ్యక్షులు పి.మధుసూదన్, శ్రీకాంత్ రెడ్డి, రాజారెడ్డి, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, డీఆర్.శ్రీధర్, అనిమి రెడ్డి, భాసిరెడ్డి, పీఏసీఎస్, సెక్రెటరీ డి.రాజు, పెద్ద కిష్టన్న, సహకార సంఘం డైరెక్టర్స్ సంఘం సిబ్బంది, సభ్యులున్నారు.

కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

- రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాలు

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశంలో కమ్యూనిస్టు పార్టీలు వామపక్ష సామాజిక ఉద్యమాలకు తీరని లోటు అని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రైతు విద్యార్థి సంఘాలు ఆవేదనను వ్యక్తం చేశాయి. శనివారం స్థానిక కృష్ణవేణి చౌరస్తాలో సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా వైద్యులు డాక్టర్ మోహన్ రావు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ స్వామి, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది మధుసూదన్ బాబు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఆలూర్ ప్రకాష్ గౌడ్, ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు అతికూర్





రహమాన్, దళిత ఐక్యవేదిక నాయకులు ఆర్.మోహన్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కృష్ణ, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఇక్బాల్ పాషా, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు వివి. నరసింహ, ఉప్పేర్, నరసింహ, తెలంగాణ రైతు సంఘం నాయకులు తిమ్మప్ప, తెలంగాణ ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆశన్న, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యామ్ అంజి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, బీఆర్ఎస్‌వీ నాయకులు కుర్వ పల్లయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం భావ ప్రకటన స్వాతంత్రం కోసం నిరంతరం పోరాడిన పోరాట యోధుడు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలోనీ వైఎస్ఆర్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దేవదాసు, నాయకులు మేకల ఆంజనేయులు, ప్రవీణ్, తిమ్మప్ప, గోవిందు, రాము, పరశురాం తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం రేవులపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వివి.నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజి, దండోరా వెంకటన్న, చరణ్, రాళ్ళ బిమయ్య, మాజీ సర్పంచ్ శివారెడ్డి, రామన్న, లక్ష్మయ్య, డోల ఆంజనేయులు, శ్రీనివాసులు, ఈశ్వర్, ఏసు, సామేలు, రాజు, శివాజీ, మద్దిలేటి, హోటల్ రమేష్ పాల్గొన్నారు.



నారాయణపేట : మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి చిత్రపటానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌రామ్, సీపీఎం నాయకులు దస్తప్ప, బాలప్ప, గుండెగారి లక్ష్మయ్య, సుదర్శన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ : పట్టణంలో సీపీఐ(ఎం) మక్తల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శ్వాసకోశ సమస్యతో చనిపోయిన సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ కన్వీనర్ పి.ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోవిందరాజు, ఏరియా కమిటీ సభ్యులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు భరత్ కుమార్, వెంకటయ్య, నరసింహ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు బాలు, వెంకటప్ప, నాగులు నరసింహులు, వెంకటేష్, రాయప్ప, ఉప కులాల రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య జిల్లాయే లక్ష్యం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-నారాయణపేట



నారాయణపేటను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సిద్ధార్థ యోగ విద్యాలయం, నారాయణపేట పతాంజలి యోగ సమితి, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ప్రకృతి ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ విశిష్ట అతిథులుగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. సదస్సుకు ఎక్కువగా అలోపతిక్ వైద్యులే వచ్చారన్నారు. అలోపతిక్‌లో ప్రకృతికి సంబంధించిన మందులు ఉంటాయని తెలిపారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఇలాంటి ప్రకృతి ఆరోగ్య వైద్య సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. పేట జిల్లాలో ఇలాంటి సదస్సులను తరచూ నిర్వహించాలని కోరుతూ నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో అరగంట పాటు యోగా, వ్యాయమంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అరగంట పాటు యోగ, వ్యాయామం చేస్తే శరీరానికి రోజంతా శక్తి లభిస్తుందని, రోజువారీ జీవితం సుఖంగా ఉంటుందన్నారు. ప్రస్తుత కాలంలో ఇలాంటి సదస్సులు చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నారాయణపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్, ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కే.వై.రామచంద్ర, డాక్టర్ ఎన్జీ పద్మ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టన్ ఏపీ, తెలంగాణ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రముఖ ఇన్ఫెక్షన్ డిసీజెస్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్, విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి,మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టాడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరసింహారావు నగరి, ప్రధాన కార్యదర్శి యశ్వంత్ లాండిగే, పతాంజలి యోగాసమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్, విశ్వ మానవతా సంస్థ నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున్, వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ చిట్టెం మాధవరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కన్వీనర్ వెంకోబా, లయన్స్ క్లబ్ సభ్యుడు రవికుమార్ గౌడ్, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే వాకిటి



నవతెలంగాణ-ఊట్కూర్

పేదల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని చిన్న పొర్ల ఎడవెల్లి గ్రామాలలో మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా చిన్న పొర్ల గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం బాగుపడాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చిన్నపొర్ల గ్రామంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ లబ్ది చేకూరుతుందన్నారు. గ్రామంలో ఇంకా ఎవరికైనా గ్యాస్ సబ్సిడీ రానివారు కూడా స్థానిక పంచాయతీ కార్యదర్శి కలవాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షానికి మట్టి మిద్దె పూర్తిగా కూలిపోయినట్లయితే వారికి నూతన ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు తాత్కాలికంగా పడిపోతే రూ.16,500 ఇవ్వటం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్, తహసిల్దార్ చింత రవి, వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ మాలి పటేల్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, ప్రశాంత్, మహమ్మద్ హుస్సేన్, లబ్ధిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య

- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కోస్గి



ముఖ్యమంత్రి ఆదేశాలతో ఒక ఎమ్మెల్యే సహచర ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావును అరెస్టు చేయడం సరైంది కాదన్నారు . ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు నేటి వరకు అమలు కావడం లేదన్నారు. ఆగస్టు 15లోగా 46 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి కేవలం 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 30శాతం మందికి మాత్రమే మాఫీ అయ్యాయని మిగిలిన వారందరికీ మాఫీ అయ్యేంతవరకు ప్రజల తరపున పోరాటం చేస్తానన్నారు. రైతు రుణమాఫీ నుండి ప్రజల దృష్టి మరలచేందుకే తెరపైకి హైడ్రాను తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ సమీపంలోని ముచ్చర్ల , ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో 13వేల ఎకరాలను సేకరించిందని అక్కడ చేపట్టకుండా కొడంగల్ నియోజకవర్గంలోని ఏడు గ్రామాలలో ఎందుకు చేపడుతున్నారో తెలియజేయాలన్నారు. కరివేనా రిజర్వాయర్ ఇప్పటికే పూర్తయిందని కాలువల పనులు చేపడితే కొడంగల్ లోని 1,50,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇది కాకుండా నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం విడ్డూరమైన చర్య అన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాసం రామకృష్ణ, దౌల్తాబాద్ జడ్పిటిసి మైపాల్, వెంకట్ నర్సింలు, మధు యాదవ్ ఉన్నారు.

సమస్యల వలయంలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట దగ్గర గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలో కందిరీగల బెడద చాలా ఉందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినులకు తాగునీటి సమస్య ఉందని తాగడానికి స్వచ్ఛమైన నీరు దొరకడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీఎల్‌వై విద్యార్థి సంఘాల నాయకులు నోడల్ ఆఫీసర్ నిర్మల దగ్గర మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ అన్నారు. గురుకుల బాలికల కళాశాల లోగల చెట్టుకు ఉన్న కందిరీలు పొరపాటున కందిరీగలు ఒక్కసారి దాడి చేస్తే వందల మంది విద్యార్థినుల పరిస్థితి ఏంటి ఇంత దారుణ పరిస్థితికి బాధ్యులు ఎవరు అవి ఒక్కసారి దాడి చేస్తే ఇప్పటికే ఇక్కడ హాస్టల్లో కుక్కలు కరిచి 14 మంది విద్యార్థినులు గాయపడినట్టుగా సమాచారం. విద్యార్థినుల పరిస్థితి ఏంటి? ఎవరు బాధ్యత వహిస్తారు. ఇప్పటికైనా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నోడల్ ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థినుల తల్లిదండ్రుల డిమాండ్ చేశారు. వారం రోజులలో సమస్యలను పరిష్కరిస్తామని సంబంధిత ప్రిన్సిపాల్ తెలపగా విద్యార్థి సంఘ నాయకులు సరే అని వెను తిరిగారు. ఒకవేళ వారం రోజులలో సమస్యలు పరిష్కారం కాకపోతే విద్యార్థినిలతో విద్యార్థినిల తల్లిదండ్రులతో కలసి రోడ్డుని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

నారాయణపేట : జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో జాతీయ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, దేశభక్తి గీతాల, చిత్రలేఖనం మరియు డిక్టేషన్ మొదలగు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సమితి అధ్యక్షులు హరినారాయణ బట్టడ్, హిందీ ప్రొపెసర్ నర్సింహా రావు కల్యాణి మాట్లాడుతూ హిందీ భాష భారత దేశం యొక్క ఆత్మ అని అన్నారు. హిందీ భాషను సుమారుగా 150 దేశాలలో హిందీకి సంబంధించిన కోర్సులు బోధిస్తున్నారని తెలిపారు. దానికి గుర్తుగా హిందీ జాతీయ భాషతో పాటు అంతర్జాతీయ భాషగా గుర్తిపు పొందిందని తెలిపారు. దేశ భాష అయిన హిందీ భాషను ప్రచారం చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. కార్యక్రమంలో ఆత్మారాం ఎడ్కే, హిందీ ప్రచార సమితి కార్యదర్శి అమర్నాథ్ కాంబ్లె, హిందీ ఉపాధ్యాయులు సుఖ్ దేవ్, విఠాల్ రావు,శ్రీనివాస్, సుదీర్, సత్య నారాయణకాంబ్లె, శంకర్, దీపక్, హెచ్.నర్సింహా, దీపక్, అరవింద్, రామకృష్ణ, ఉజ్వాల, అనురాధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల



ఈనెల 16వ తేదీ (సోమవారం) మిలాద్-ఉన్-నబి పండగ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినందున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందికి గురి కాకూడదని ఆయన తెలిపారు.

వినాయకునికి ఎస్పీ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మెయిన్ చౌక్ దగ్గర శ్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం శ్రీ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐలు శివశంకర్, రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, శ్రీ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు నవీన్, సంపత్, సురేష్, శివ, వెంకట్, రాజు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



నవ తెలంగాణ-ఊట్కూర్

రేషన్ బియ్యంను అక్రమంగా నిల్వచేసిన వాటిని పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది పోలీసు రెవిన్యూ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎండి అబ్దుల్ అనే వ్యక్తి చుట్టుపక్క ఇంట్లో నుండి పిడిఎస్ బియ్యం సేకరించి గ్రామంలోని పీర్ల మసిద్ లో అక్రమంగా పిడిఎస్ బియ్యం ను అక్రమంగా జమ చేసి పెట్టుకున్నారన్న విషయం మేరకు ఊట్కూర్ పోలీస్ ద్వారా వెళ్లి మొత్తం బస్తాలు 26 ఒకొక్క బస్తా లో 25 నుండి 30 కిలోల మధ్య ఉన్న మొత్తము 7:80 క్వింటాలు బియ్యంను స్వాదిన పర్చుకొని బిజ్వర్ గ్రామానికి చెందిన అబ్దుల్ అనే వ్యక్తి పై 6 ఎ కేసు నమోదు చేయించి చౌకదర దుకాణం నెంబర్:4607005 లో బియ్యం ను భద్రపరిచినట్లు వారు తెలిపారు

శవంతో బాధితుల ధర్నా

నవతెలంగాణ-మల్దకల్



మండల పరిధిలోని మద్దెలబండ గ్రామానికి చెందిన నర్సింలు(40) భార్య అక్రమ సంబంధమే వల్లే చనిపోయాడంతూ కుటుంబ సభ్యులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింలు శుక్రవారం మృతి చెందగా పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. కాగా పోలీసులు పంచనామాలో విద్యుత్ షాక్‌తో చనిపోయాడంటూ తెలిపారన్నారు. కానీ నర్సింలు విద్యుత్ షాక్‌తో చనిపోలేదని, ఉద్దేశపూర్వకంగానే చంపేశారన్నారు. న్యాయం కోసం ధర్నా చేపట్టామని మృతుడి బంధువులు తెలిపారు. ఈ ధర్నాలో ముందుగా గద్వాల్ సీఐ ఈ కేసు నిమిత్తం దర్యాప్తు చేస్తున్నట్లు తెలవడంతో గద్వాల్ సీఐకు లంచం ఇచ్చి మా కేసును పక్కదారి పట్టించేందుకు నింధితులు ప్రయత్నిస్తున్నారన్నారు. అందుకే తమకు న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.